తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ బుధవారం 14 - 01 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 2

## 645 ఇండ్లను బ్లాక్ లిస్ట్ నుంచి తొలగించాలని..

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా



- మోత్కూరులో పేదల ఇండ్లను కుట్రపూరితంగా బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అమ్మకుండా, కొనకుండా చేసి పేదల ఆస్తి హక్కును కాలరాయడమే
- ప్రభుత్వ భూముల సాకుతో పేదల ఆస్తులను లాక్కునే కుట్ర అని బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం 645 పేదల ఇండ్లను అక్రమంగా బ్లాక్ లిస్టులో పెట్టిందని, వెంటనే వాటిని బ్లాక్ లిస్టు నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొన్నేండ్ల కిందట పేదలు ఆ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్నారని, మున్సిపాలిటీకి అన్నిరకాల పన్నులు కూడా చెల్లిస్తున్నారని, ఆ స్థలాలను ప్రభుత్వ భూములుగా చూపి బ్లాక్ లిస్టులో చేర్చడం అన్యాయమన్నారు. పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు, రోగమొస్తే వైద్యానికి అప్పుల పాలు కాకుండా ఇండ్లు తాకట్టు పెట్టడానికి, అమ్మడానికి వీలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టిందని, ఇది పేదల ఆస్తి హక్కును కాలరాయడమేనన్నారు. చట్ట ప్రకారం డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఇండ్లతో పాటు వ్యవసాయ భూములను కూడా ప్రభుత్వ భూములుగా చూపి బ్లాక్ లిస్ట్ లో చేర్చడం తీవ్ర అన్యాయమన్నారు. 60, 70 ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇండ్లను ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే బ్లాక్ లిస్ట్ లో చేర్చిందని, దాని వెనుక పేదల ఆస్తులను కాజేసే పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఇన్నేండ్లుగా లేని సమస్య కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఎందుకు వచ్చిందని, ప్రభుత్వ భూములను సాకుగా చూపించి పేదల ఆస్తులను లాక్కునే కుట్రలా కనిపిస్తోందని ఆరోపించారు. బ్లాక్ లిస్ట్‌లో చేర్చిన 645 ఇండ్లను ప్రభుత్వం వెంటనే తొలగించాలని కోరుతూ తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జంగ శీను, మార్కెట్ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్, నాయకులు మర్రి అనిల్, బయ్యని పిచ్చయ్య, పురుగుల మల్లయ్య, మంచె గోవర్ధన్, దబ్బెటి రమేష్, చుక్క వెంకన్న, చేతరాశి వెంకన్న, దాసరి నరేష్, గుంటి దేవా, అన్నందాసు విద్యాసాగర్, కోక బిక్షం, భాషబోయిన బిక్షం, మొరిగాల రాజు, అన్నందాసు మత్స్యగిరి, కొమ్ము సైదులు, సుదగాని వెంకన్న, బందెల శీను, చుక్క అశోక్, మొరిగాల రాజయ్య, దాసరి కనకయ్య, కందుకూరి సురేందర్, కూరెళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
బుధవారం



# ఘనంగా భోగి



**ప్రజావారధి/మోత్కూరు**

సంక్రాంతి సంబరాలను మోత్కూరు మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. మూడు రోజుల వేడుకల్లో భాగంగా బుధవారం తొలిరోజు భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేశారు. ఉదయాన్నే భోగి మంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. ఇంట్లో ఉన్న పాత వస్తువులతో భోగి మంటలు వేయడం ద్వారా చెడును, దరిద్రాన్ని తొలగించుకున్నట్టేనని ప్రజల నమ్మకం. యువతులు, మహిళలు ఇండ్ల ముందు రంగురంగుల రంగవళ్లులు తీర్చిదిద్దారు. దీంతో పట్టణంలో, గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్‌లో యువకులు భోగిమంటలు వేసి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రాజు, నవీన్, సాయి, పాండు, దశరథ తదితరులు పాల్గొన్నారు.